జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 21-11-2025
పేజీలు : 10

# సిసి రోడ్ల విస్తరణ అస్తవ్యస్తం..

- పనులు నాణ్యతకు తిలోదకాలు - కరువైన పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణ



**ఎలిగేడు నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):**ఎలిగేడు మండలం పలు గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ ,వివిధ రకాల నిధులతో గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణానికి

3



## అభివృద్ధి పనులపై పురోగతి

# సాధనకు కృషి చేయాలి

- అధికారులు సమన్వయంతో పనిచేయాలి- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష

**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల పురోగతి ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.

మిగతా 5లో...



## చేసిస్ నెంబర్ అరిగిపోయి, ఫిట్నెస్ కాక ఇబ్బందులు

# పడుతున్న వాహన యజమానులు

సమస్యకు పరిష్కారం చూపలేకపోతున్న రవాణా శాఖ అధికారులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (రాజా జ్యోతి ):** వాహనాల చేసిస్ నెంబర్ అరిగిపోవటం వల్ల ఫిట్నెస్ చేసే సమయంలో వాహన యజమానులు ఇబ్బంది పడుతున్నారు చేసిస్ నెంబర్ అనేది కాలక్రమమైన అరిగిపోతూ ఉంటాయి అందువల్ల వాహనం తయారు చేసే సమయంలో మూడు నుంచి నాలుగు వివిధ ప్లేసులో ముద్రిస్తూ ఉంటారు స్టాంప్ పించ్ ధ్రువీకరణ చేసి...

6 లో..




## స్థానిక సంస్థ ఎన్నికలు

# సమర్ధవంతంగా నిర్వహించాలి

– రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

7 లో..

కరీంనగర్ టౌన్, నవంబర్ 20( ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో..



# ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు త్వరితగతిన జారీ చేయాలి

## –జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి



**చొప్పదండి, నవంబర్ 20(ప్రజా జ్యోతి):** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి జాప్యం లేకుండా ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి తహసిల్దార్లను కోరారు. ఈ మేరకు గురువారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈబీసీ విద్యార్థులకు రూ.4000 స్కాలర్షిప్ ఇస్తున్నందున ఆదాయ,కుల దృవీకరణ పత్రములు అవసరం ఉంటుందని తెలిపారు. పాఠశాల విద్యార్థులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా పాఠశాల హెడ్మాస్టర్లే దరఖాస్తులను ఆ టెస్ట్ చేసి తాహసిల్దార్ కార్యాలయానికి పంపాలని సూచించారు. దీనివల్ల విద్యార్థులకు సులభతరం అవుతుందని అన్నారు. ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలువిద్యార్థులకు త్వరితగతిన జారీ చేయాలని తాహసిల్దార్లకు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ నషా ముక్తి భారత్ (డ్రగ్స్ రహిత) సమాజాన్ని నిర్మిద్దాం

## జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సేల్ దేవిక




**ఎల్లారెడ్డిపేట నవంబర్ 20( ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండలంలోని జెడ్పిహెచ్ఎస్. రాచర్ల గొల్లపల్లిలో తెలంగాణలో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ పరివర్తన లో భాగంగా నషాముక్త భారత్ అభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఇందులో ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేటర్ శ్రీ జనార్దన్ గారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను వాడడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలను వాడకూడదని , ఎవరైనా వాడితే టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేసి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ సెల్ నుండి శ్రీమతి దేవిక మేడం గారు మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ, చైల్డ్ లేబర్ ను నివారించడం, బాల్యవివాహాలని అడ్డుకునే విధానం, ఫోన్ వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. భార్గవి గారు పోక్సో చట్టం గురించి వివరించారు. విద్యార్థులచే మాదక ద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపి. మురళీధర్ గారు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించిన జిల్లా వైద్యాధికారి రజిత



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ మైనార్టీ బాలికల హాస్టల్ మరియు బాలికల ట్రైబల్ హాస్టల్ గురువారం సందర్శించి, బాలికల ఆరోగ్యము వ్యక్తిగత పరిశుభ్రతలో రుతుస్రావం (మెన్స్ట్రువలు) పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ, తినే ముందు, బాత్రూం బయటికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని చలి ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉన్ని దుస్తులు ధరించి, ఆరోగ్యం కాపాడుకోవాలని, ఆహార పదార్థాల నిల్వలను, తయారు చేసే ఆహార పరిస్థితిని, ఆహార పదార్థాలు తయారు చేసే వ్యక్తులను పరిశీలించి, వ్యక్తిగత పరిశుభ్రత( కాళ్లు చేతులు శుభ్రంగా, చేతి వేల గోర్లు చిన్నగా కత్రించుకోవాలని, తలలో వెంట్రుకలు రాలకుండా కాప్ (టోపీ) ధరించాలని, చేతులకు గ్లౌజులు కాళ్లకు సాకుస్ ధరించాలని ) మరియు పరిశుభ్రమైన ఆహారముపైఅవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత మరియు డాక్టర్ సంపత్ కుమార్ సి హెచ్ ఓ బాలచంద్రం పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు జడ్పిహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక




**చొప్పదండి, నవంబర్ 20(ప్రజా జ్యోతి):** ఈనెల 22 నుండి నల్గొండ లో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ (అండర్ 17 ఇయర్స్) విభాగంలో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జట్టుకు చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) విద్యార్థులు టీ. తరుణ్, యు. వినీత్,సిహెచ్. కృష్ణ,పి .అక్షయ, బి .శ్రీదేవి (9వ తరగతి ) లు ఎంపికయ్యారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ తెలిపారు . ఈ నెల12తేదీన జగిత్యాల లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీలో చక్కటి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి జలీల్ క్రీడాకారులను అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థులను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణను అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనవిద్యార్థులను ,ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో దిశా నిర్దేశం

## చేసిన జిల్లా వైద్యాధికారి ఎస్ రజిత



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారు లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కేంద్ర ఆరోగ్య పథకాల లక్ష్యాలు సాధించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవాల కొరకు ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులకు దిశా నిర్దేశం చేసినారు. ఈ సమావేశంలో పిఓఎంహెచ్యను డాక్టర్ అంజలి ఫ్రెండ్, డాక్టర్ సంపత్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ నహిమ గార్లు పాల్గొన్నారు.

# బర్త్ డే వేడుకల్లో పోలీసులపై దురుసు ప్రవర్తన

## - కేసు నమోదు చేసిన ఎస్సై రాజు




**రామడుగు,నవంబర్ 20(ప్రజా జ్యోతి):** రోడ్డుపై బర్త్ డే వేడుకల్లో కొంతమంది యువకులు పోలీసులపై ప్రవర్తన శృతిమించడంతో కేసు నమోదుఅయ్యేవరకు వెళ్ళింది తతంగం. వివరాల్లోకి వెళితే...రామడుగు మండల కేంద్రంలో బుధవారం రాత్రి స్థానిక బస్టాండ్ ప్రధాన రహదారిపై కొంతమంది యువకులు ఓ యువకుని పుట్టినరోజువేడుకలు జరుపుకున్నారు. అదే సమయంలో పెట్రోలింగ్ లో భాగంగా స్థానిక పోలీసులు వారి వృత్తిలో భాగంగా గస్తీ తిరుగుతుండగా కొంతమంది యువకులు వారి కంటపడ్డారు. ప్రధాన రోడ్డుపైనే పుట్టినరోజు వేడుకలు ఏంటి అని పోలీసులు ప్రశ్నిస్తే బదులు ఇవ్వాల్సి పోగా పోలీసులపై దురుసగా ప్రవర్తించి నానా బూతులు తిడుతూ హంగామా సృష్టించారు. ఈ ఘటనపై ఎస్సై రాజును వివరణ కోరగా పోలీసులపై కొంతమంది యువకులు దురుసుగా ప్రవర్తించిన తీరు నిజమేనని చట్టపరంగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

# ఎల్లారెడ్డిపేట ఉత్తమ సహకార సంఘం అవార్డు

## సింగిల్ విండో అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ సహకార యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సహకార వారోత్సవాలలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ అవార్డులను ప్రధానం చేసింది. సహకార యూనియన్ భవనంలో అవార్డుకు ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో బ్యాంకు ఉత్తమ ప్రదర్శనగా ఆ బ్యాంకు ఎన్నికయింది అధ్యక్షుడు గుండారం కృష్ణారెడ్డికి నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు చేతుల మీదుగా ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డికి ఉత్తమ వినియోదారుల ప్రదర్శనకు అవార్డును అందజేశారని చైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు.



# సిసి రోడ్ల విస్తరణ అస్తవ్యస్తం

**పనులు నాణ్యతకు తిలోదకాలు**

**కరువైన పంచాయతీ రాజ్ అధికారుల పర్యవేక్షణ**





ఎలిగేడు నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):ఎలిగేడు మండలం పలు గ్రామాల్లో ఎస్సీ సబ్ ప్లాన్ ,వివిధ రకాల నిధులతో గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంచిదైనప్పటికీ. సిసి రోడ్ల పనులు అస్తవ్యస్తంగా కొనసాగించడంపై కాలనీవాసులు, గ్రామాల్లో తీవ్ర ఆరోపణ వ్యక్తం అవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాలు జోరుగా కొనసాగినప్పటికీ. అధికారుల పర్యవేక్షణ లోపమే కాంట్రాక్టర్లు ఇస్టారానుసారంగా పనులు చేస్తున్నరానే. ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. **క్యూరింగ్ పూర్తికాకుండానే:** సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ. క్యూరింగ్ సిమెంటు నిర్మాణాలకు 21 రోజులు పాటు బాగా నీళ్లు పోసి క్యూరింగ్ చేయాలి కనీసం 11 రోజులైనా ఇలా చేయకపోతే నిర్మాణాలు ఎక్కువ కాలం మన్నికంగా. ఉండకపోగా రోడ్లు వేసిన 20 రోజుల్లోనే పగుళ్లు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి నాసిరకమైన సిసి రోడ్ల నిర్మాణాలపై అధికారుల పర్యవేక్షణలోపించడంతో. కాంట్రాక్టర్లకు అధికారులు కొమ్ముకొస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ పై విషయమై ఎలిగేడు పంచాయతీరాజ్ ఏఈ వివరణ కోరగా అందుబాటులోకి రాలేదు.

## పేదల సేవకు 'మై వేములవాడ ట్రస్టు' అంకితం

**– ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):**

మై వేములవాడ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోగురువారం రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు పోమార్ శ్రీనివాస్–లక్ష్మి దంపతులు గుజారాతీ సరోజన జ్ఞాపకార్థం అందించిన సహకారంతో సుమారు 60 మంది పేషంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగిందని ట్రస్టు సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, చింతపంటి శ్రీనివాస్, గుడిసె హరీష్, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**కరీంనగర్ క్రైం,నవంబర్ 20,ప్రజాజ్యోతి:**

**కరీంనగర్ క్రైం,నవంబర్ 20,ప్రజాజ్యోతి:**ఓ వ్యక్తి పోగొట్టుకున్న తన సెల్ ఫోన్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో కనుగొని బాధితుడికి గురువారం అప్పగించారు.రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రామగుండం కు చెందిన ఆకుల శివకుమార్ అనే వ్యక్తి తన వన్ ప్లస్ ఫోనును అక్టోబర్ 26న ఆరేపల్లి లో పోగొట్టుకొగా రూరల్ పిఎస్ లో ఫిర్యాదు చేసాడు,సిఈఐఆర్ టెక్నాలజీ తో ఫోనుని కనుక్కొని రికవరీ చేసి బాధితునికి అప్పగించినట్లు తెలిపారు,ఫోనును రికవరీ చేయడంలో కృషిచేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సిఐ అభినందించారు .



# బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బాలల దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమం మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ చట్టాల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని అన్నారు. స్నేహితా కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ బాలల హక్కులను వివరిస్తున్నామని అన్నారు. బాల బాలికలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా 1098 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి వేధింపులు ఎదురవుతున్న పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పెట్టెలో ఫిర్యాదు వేయాలని అన్నారు. బాలలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ బాల్యవివాహాలను నివారించాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అలాగే మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం గురించి సమాచారం ఉంటే నిర్భయంగా తెలియజేయాలని అన్నారు. అనంతరం బాలల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్లో పిల్లలకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. సైన్ లాంగ్వేజ్ లో జాతీయ గేయం పాడిన వారిని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించిన ప్రభుత్వ క్రీడా పాఠశాల విద్యార్థులను అభినందించారు.పిల్లల దత్తతకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించి బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గంగాధర్, మండల విద్యాధికారి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు

**– జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ**



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 21 శుక్రవారం నుండి జిల్లాలోని 13 మండలాల్ల చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి పారం లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణంలో గురువారం సమావేశంలో మాట్లాడారు. నవంబర్ 7న పాఠశాల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుల్లో 8వ తరగతి నుండి ఒకరు, 9వ తరగతి నుండి ఒకరు, 10వ తరగతి నుండి ఒకరతి కలుపుకొని మొత్తం ముగ్గురు మండల స్థాయిలో జరగబోయే మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో కన్వీనర్స్ కోకన్వీనర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక గత 36 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణ, వేసవి కాలంలో శీతల పానీయాలు వద్దు, సహజపానియాలే ముద్దు అనే కార్యక్రమం, మూఢనమ్మకాలపై, భానుమతి చేతబడి లాంటి వాటిపై అవేర్నెస్ కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు సృజనాత్మక శక్తిని, తార్కిక ఆలోచనను పరిశీలించి, పరిశోధించి ప్రశ్నించే విధానాన్ని, శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందిస్తుందని, కాబట్టి మండల స్థాయి చెకుముకి టెస్ట్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల నరేందర్, జింక శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**–అదనపు కలెక్టర్ గడ్డం నగేష్–వేములవాడ రూరల్, చందుర్తి మండలాల్లో పరిశీలన**



**వేములవాడ రూరల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం ఆచంపల్లి, వెంకటాంపల్లి, నమిలిగుండుపల్లి, చందుర్తి మండలం మూడపల్లి,ఆశిరెడ్డిపల్లి, రామన్నపేట, చందుర్తి, మల్యాల, నర్సింగాపూర్, కిష్టంపేట్, జోగాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. దళారులకు అడ్డుకట్ట వేసేందుకు, రైతులకు మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వెల్లడించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 నిర్ణయించిదని వెల్లడించారు. కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులకు ధాన్యం విక్రయించవద్దని కోరారు.

# రోజువారీ త్రాగునీటి సరఫరా చేపట్టాలి

**- మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్**



**కరీంనగర్ కలెక్టరేట్ నవంబర్ 20 ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరంలోని గిద్దపెరమళ్ల దేవాలయ ట్యాంక్ పరిధిలో నివసించే ప్రజలకు ప్రతిరోజూ త్రాగునీటి సరఫరా చేయాలని కోరుతూమాజీ కార్పొరేటర్ జంగిలి ఐలేందర్ యాదవ్ గురువారం మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ట్యాంక్ పరిధిలోని 9, 32, 10, 11, 31వ డివిజన్ ప్రజలు బోర్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. డ్యామ్‌లో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ సరఫరా జరగకపోవడం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తున్నదని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. విషయాన్ని వెంటనే స్పందించిన కమిషనర్, సంబంధిత డి ఈ , ఏ ఈ అధికారులకు రోజువారీగా నీటి సరఫరా జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు సమాచారం. త్వరలోనే సమస్య పరిష్కారం కానుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. రాంపూర్ ట్యాంక్ పరిధి ప్రజల తరఫున కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు మాజీ కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయుడి ప్రేమాయణం

**- సమాజానికి ఏం చెబుతున్నట్లు - మహిళ కమీషన్ వరకు వెళ్లిన విషయం**

**- చర్యలు తీసుకోవాలంటున్న విద్యార్థినిల తల్లిదండ్రులు**




**రామడుగు,నవంబర్20(ప్రజా జ్యోతి):** ఒక గురువు విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సింది పోయి ఆ పాఠశాలలో ప్రేమాయణంవెలబోస్తూసవ్య సమాజానికి, విద్యార్థులకు ఏం సందేశం ఇస్తున్నట్లు అని తల్లిదండ్రులు,గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.... రామడుగు మండలంలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఓ వ్యక్తి అదే పాఠశాలలో పనిచేస్తున్న మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నట్లు గ్రామస్తులు,తల్లిదండ్రులు ఉపాధ్యాయుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి విషయంపై వార్త సేకరణలో భాగంగా పాత్రికేయులు పాఠశాలను సందర్శించినప్పుడు ఈ విషయం మీ దాకా వచ్చిందా అని నవ్వుతూ బదులిచ్చారు. పాఠశాలలో ఇంతటి తతంగం నడుస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనీసం అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేనట్లు కనిపిస్తున్నాయి. అంటే తోటి ఉపాధ్యాయులే ఆయనకు రక్షణ కవచంలా నిలిచారా అని తల్లిదండ్రులు ఆ ఉపాధ్యాయులపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇట్టి విషయంపై కొద్దిరోజుల క్రితం స్థానిక మహిళలు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదకు ఫిర్యాదు చేయగా మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద ఆదేశాల మేరకు చైల్డ్ వెల్ఫేర్ రాష్ట్ర కమిటీ బృందం పాఠశాలలో విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. ఏదేమైనాప్పటికీ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం ఆయనతో పాటు తోటి ఉపాధ్యాయులకు కూడా చెడ్డ పేరే వస్తున్నట్లే. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి అట్టి ప్రబుద్ధుడిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇట్టి విషయం పై ఎంఈఓ రంగనాథ శర్మా ను వివరణ కోరగా మాకు ఫిర్యాదులు రాలేదని వస్తే చర్యలు తీసుకుంటామని బదులిచ్చారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో పారడైజ్ విద్యార్థుల ప్రతిభ




**కరీంనగర్ టౌన్, నవంబర్ 20( ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని స్థానిక కేంద్ర గ్రంథాలయంలో గతవారం నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై పలు పోటీలను నిర్వహించారు. ఇట్టి పోటీలలో పారడైజ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని పలు విభాగాలలో జిల్లా స్థాయిలో బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి తెలిపారు. డ్రాయింగ్ విభాగంలో యు.శివాణి 8వ తరగతి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతిమెమరీ విభాగంలో ఏ. మహిత్ 9వ తరగతి జిల్లాస్థాయిలోప్రథమ బహుమతిక్విజ్ విభాగంలో సాన్విత టీం జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి.వ్యాసరచన పోటీలలో సనా 9వ తరగతి జిల్లా స్థాయిరెండవ బహుమతి .మెహిందీ విభాగంలో యు. శివాణి 8 వ తరగతి జిల్లాస్థాయిలో రెండవ బహుమతి సాధించినట్లు చైర్మన్ తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక అభినందన సభలో ఇట్టి విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి ఫాతిమా రెడ్డి గారు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు పోటీపరీక్షలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ డాపి. ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపాల్ టీ. వసంత, వైస్ ప్రిన్సిపాల్ మధు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ లో స్వయం పరిపాలన దినోత్సవం



**చొప్పదండి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి మండలం ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరి పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థి దూస ప్రియాంక ప్రధానోపాధ్యాయులుగా, పీడీ గా కాల్వ అభిషేక్,శ్రీ హర్షిత్ కుమార్, శివమణి, శ్రావిక పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షితులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసము, పని పట్ల గౌరవం పెరుగుతుందని అన్నారు. ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్, రాజమౌళి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతో రైతులకు మేలు

**-ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి**



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం ప్రాథమిక వ్యవసాయ ప్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూసహకార సంఘాలు రైతుల పక్షపాతిగా పనిచేస్తున్నాయని తెలిపారు. వేములవాడ పరిధిలోని ఖరీఫ్ వర్షాకాలం కు సంబంధించిన వరి ధాన్యమును రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసామని, 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభించమన్నారు. ఇప్పటివరకు 68,924.40 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. వేములవాడ పరిధిలోని, వేములవాడ కొనుగోలు కేంద్ర%శీ%లో 13,741.20 క్వింటాళ్ల వరిధాన్యం ధాన్యం, శాత్రాజు పల్లి 1806.80 క్వింటాళ్లు, వట్టెంల 9605.60 క్వింటాళ్లు, బొల్లారం 2142.40 క్వింటాళ్లు, చెక్కపెల్లి 10,122.40 క్వింటాళ్లు, హన్మాజీపేట 3148.80 క్వింటాళ్లు, లింగంపల్లి 4538.80 క్వింటాళ్లు, మల్లారం 10,474 క్వింటాళ్లు, మర్రిపల్లి 2868.40 క్వింటాళ్లు, నూకలమర్రి 10,476 క్వింటాల్ల వరి ధాన్యాన్ని నిన్నటి వరకు కొనుగోలు చేశామన్నారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామని, సహకారం సంఘాలతో రైతుల మేలు చేకూరుస్తామని పేర్కొన్నారు.

# నిఘా వ్యవస్థలతో భద్రత మరింత బలోపేతం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- భీమన్న ఆలయంలో సీసీ కెమెరాలు, డిటెక్టర్లు ప్రారంభించిన ప్రభుత్వ విప్**





**వేములవాడ,నవంబర్ 20, (ప్రజాజ్యోతి):**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ అలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలోభద్రత దృష్ట్యా నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా భీమేశ్వరస్వామి ఆలయంలో గురువారం స్వామివారి నిదర్శించుకుని,ప్రత్యేకపూజలునిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి వేద పండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామివారి శేష వస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఏర్పాటు చేసిన 35 సీసీ కెమెరాలు, 15 హ్యాండ్ మెటల్ డిటెక్టర్లు, 5 డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని విప్ అధికారులకు సూచించారు. భక్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, పట్టణ సీఐ వీర ప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఏఈఓలు బ్రహ్మన్నగారి శ్రీనివాస్, జయకుమారి, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, శ్రీకాంతాచార్యులు, ఇతర ఆలయ ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యతతో చురుగ్గా కొనసాగుతున్న మొదటి బైపాస్ అదనపు తారు పనులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి ): సిరిసిల్ల



పట్టణంలో మొదటి బైపాస్ లో అదనపు తారు పనులు నాణ్యతతో చురుగ్గా కొనసాగుతున్నాయి మొదట తారు లేయర్ బాగున్నప్పటికీ మళ్లీ రెండవ లేయర్ వేయడంతో వాహనాలపై లోడింగ్ తగ్గుతుంది అదేవిధంగా అదరపు తారు వల్ల వాహనాలకు బలాన్ని ఇస్తుంది వాహనాలు బరువు మోసే సామర్థ్యం పెరుగుతుంది భారీ వాహనాలు వెళ్లిన రోడ్డు కృంగిపోవడం తగ్గుతుంది చిన్న చిన్న పగుళ్లు ముసుకు పోతాయి, రహదారుల ఆయుష్షు పెరుగుతుంది స్థానిక ప్రజలు ఈ పనులపై హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-జిల్లా వైద్య అధికారి డాక్టర్ రజిత**

తంగళ్ళపల్లి నవంబర్ 20: (ప్రజాజ్యోతి): విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా



వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత సూచించారు. గురువారం తంగళ్ళపల్లి మండలంలోని తెలంగాణ మైనారిటీ బాలికల హాస్టల్, ట్రైబల్ బాలికల హాస్టల్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా రుతుస్రావ (మెన్స్ట్రువల్) పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. తినే ముందు, బాత్రూమ్ బయటకు వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. చలి ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యం కాపాడుకునేందుకు ఉన్ని దుస్తులు ధరించాలని కూడా సూచించారు. అదనంగా, హాస్టల్ వంటశాలని పరిశీలించిన డాక్టర్ రజిత ఆహార పదార్థాల నిల్వ విధానం, వంట చేసే ప్రదేశం పరిశుభ్రత, ఆహారాన్ని తయారు చేసే సిబ్బందిని పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, కాళ్లు, చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, చేతి వేల గోర్లు చిన్నగా కత్తిరించుకోవడం, తల వెంట్రుకలు రాలకుండా క్యాప్ (టోపీ) ధరించడం, చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్ ధరించడం వంటి సూచనలు చేశారు. పరిశుభ్రమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజితతోపాటు డాక్టర్ సంపత్ కుమార్, సీహెచ్ఓ బాలచందర్ పాల్గొన్నారు.

## రైతుల మేలుకొరకే ప్రత్యేక ఆఫర్

**-వాహనదారులు వినియోగించుకోవాలి**

**- చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్ రావు**

సుల్తానాబాద్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి): సర్వో ఆయిల్, ఇండియన్ ఐఓసీల్ సంయుక్త ఆధ్వర్యంలో



వినియోగదారులకు ప్రయోజనకరంగా ప్రత్యేక ఆఫర్‌ను బుధవారం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వర్యంలో గురువారం దేవునిపల్లి పెట్రోల్‌బంక్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 900 మిల్లీలీటర్ల వాహన ఆయిల్ కొనుగోలు చేసిన ప్రతి వినియోగదారికి 900 మిల్లీలీటర్ల పెట్రోల్‌ను ఉచితంగా అందించగా, డీజిల్ వాహనాల ఆయిల్ కొనుగోలు పై డీజిల్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆఫర్ నేడు శుక్రవారం, మాత్రమే పరిమితమైందని సింగిల్ విండో చైర్మన్ దేవర్నేని మోహన్‌రావు స్పష్టం చేశారు. రైతులు, వాహనదారులు, వినియోగదారులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కంపెనీ తరఫున హాజరైన సేల్స్ ప్రతినిధి రాజేశ్వరరావు ఆఫర్ వివరాలను వివరిస్తూ వినియోగదారుల ఆదరణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఈఓ రమేష్ , సంఘం సభ్యులు ఆయిల్ కంపెనీ సిబ్బంది, రైతు సోదరులు వినియోగదారులు పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై పురోగతి సాధనకు కృషి చేయాలి

**-అధికారులు సమన్వయంతో పనిచేయాలి- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి**

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్-అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష**





**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్, రహదారులు, భవనాలు, పంచాయితీ రాజ్, గృహనిర్మాణ, మిషన్ భగీరథ, తదితర శాఖల అధికారులతో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల పురోగతి ప్రధాన లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్లజిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి, సరఫరాలో ఇబ్బందులు దూరం చేసేందుకు వేములవాడ నియోజ కవర్గానికి 220/11, 133/11 ఒక్కొకటి 33/11 (11) సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని విప్ వెల్లడించారు. ఆయా సబ్ స్టేషన్ల పురోగతి పై ఆరా తీశారు. రైతు విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి 50 ఎకరాల భూమి గుర్తించాలని, తాత్కాలిక భవనం కేటాయించాలని సూచించారు. ఈ భవనాలను సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభిస్తారని తెలిపారు.

**పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ:**

ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద మంజూరైన పనుల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. 10 కోట్ల రూపాయలు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, సామాజిక భవనాలు, తదితర వాటికి ఈ నిధులను కేటాయించడం జరిగిందని వివరించారు. 15 కోట్ల రూపాయలను పంచాయితీ రాజ్ శాఖ ద్వారా మంజూరు చేయించి, పనుల జాతర కార్యక్రమం చేపట్టడం జరిగింది. పనుల జాతరలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, మొదలైన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన పనుల పురోగతిపై ఆరా తీశారు. బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాల పనులు ప్రారంభం కాకుండా ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, రహదారి నిర్మించే ప్రదేశాల్లో వేసిన విద్యుత్ స్తంభాలను తొలగించి, రహదారులు నిర్మించాలని ఆదేశించారు.

**రహదారులు, భవనాల శాఖ:**

మూలవాగు వంతెనకు 2015 లో శంకుస్థాపన చేసి,య పనులు ప్రారంభించకుండా ఉంచారని, ఈ మధ్య తిరిగి శంకుస్థాపన చేసుకున్నామని వివరించారు. వంతెన నిర్మాణం కోసం 6 కోట్ల 90 లక్షల రూపాయలు భూసేకరణ కోసం కేటాయించడం జరిగిందని, అవసరమైన భూసేకరణ చేసి, పనులు ప్రారంభించి, పనులు వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలంలో లోగా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న కల్వర్టులు, రహదారుల మరమ్మత్తు పనులపై ఆరా తీశారు. దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, వంతెనలకు భవిష్యత్ లో ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. మోత్కురావుపేట–చందుర్తి రోడ్డుకు అటవీ శాఖ నుంచి అనుమతి వచ్చిందని, రూ. 24 కోట్లతో రోడ్డు పనులు పూర్తి చేయనున్నామని వివరించారు. మూలవాగు, పెంటి వాగు పై బ్రిడ్జిల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు.

**నీటి పారుదల శాఖ..** ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలో మొత్తం 10 చెరువుల పనులు మొదలు కాగా, 7 పూర్తి అయ్యాయని, మర్రిపెల్లి, లచ్చపేట, కలికోట సూరమ్మ ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయని ఈఈ తెలిపారు. తక్కువ బడ్జెట్ తో ఎక్కువ ఎకరాల భూమి సాగులోకి తీసుకు వచ్చేందుకు రూ. 325 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, పనులు పూర్తి చేస్తే 45 వేల ఎకరాల భూములకు సాగులోకి వస్తాయని విప్ వెల్లడించారు. జిల్లాలో ఆయా ప్రాజెక్టులు పూర్తిట్ చేస్తే దాదాపు లక్ష 50 వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని వివరించారు. మల్కపేట ప్రాజెక్ట్ కోసం కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి మొత్తం 700 ఎకరాల భూమి అవసరమని జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్ తెలిపారు. గ్ వాటి కోసం పూర్తి ప్రతిపాదనలు పంపాలని విప్ సూచించారు. వీటిని పూర్తి చేస్తే వేలాది ఎకరాల భూములు సాగులోకి వస్తాయని విప్ తెలిపారు.

**ఇందిరమ్మ ఇండ్లు..** వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, 1957 ఇండ్ల నిర్మాణాలకు మార్కింగ్ చేయడం జరిగిందని, 1482 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని, 12 ఇండ్ల నిర్మాణం ఇప్పటివరకు పూర్తయిందని గృహ నిర్మాణ శాఖ అధికారులు వివరించారు. మండలాల వారీగా ఇండ్ల నిర్మాణాల పురోగతిపై ఆరా తీశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఏమైనా క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని, ఇసుక సమస్యలు ఉంటే50 పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను విప్ ఆదేశించారు.

**వీటీడీఏ ..**

వేములవాడ రాజన్న ఆలయం ద్వారా ప్రతి ఏడాది రూ. 186 కోట్ల ఆదాయం వస్తుందని, అదే స్థాయిలో భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు గత ఏడాది సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఇదేరోజు నవంబర్ 20 వ తేదీ 2024న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 150 కోట్ల ఆలయ విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈసమావేశంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు నేత హిడ్మా ఎన్కౌంటర్ బూటకమే

**-హిడ్మాను పట్టుకొని హింసించి చంపారు-మోడీ, అమిత్ షా లది హింసాత్మక పాలన**

**-టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్**




**జమ్మికుంట, నవంబర్20( ప్రజాజ్యోతి ):** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా ఎన్కౌంటర్ బూటకమేనని, ఇది కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ల అరాచక పాలనకు నిదర్శనమని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత మూడు రోజుల కిందట జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్ను తీవ్రంగా ఖండిస్తూ, సంపత్ గురువారం హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఆరు నెలల నుంచి దేశంలో 'ఆపరేషన్ కగారు' పేరుతో బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా విస్మరించి, మావోయిస్టులను చంపడమే లక్ష్యంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తోందని సంపత్ ఆరోపించారు. హిడ్మా ఎన్కౌంటర్ ముమ్మాటికీ బూటకమేనని ఆయన స్పష్టం చేశారు.ఒక కేంద్ర కమిటీ సభ్యుడికి రక్షణగా ఉండవలసిన 28 మంది మావోయిస్టులు విజయవాడ నగరంలో ఒక ఇంట్లో ఎలా దొరుకుతారు? అందరూ దొరికినా, హిడ్మా, అతని భార్యతో పాటు ఇంకో ముగ్గురిని మాత్రమే హింసించి చంపడం వెనుక ఉన్న రహస్యం ఏమిటి?" అని ఆయన కేంద్రాన్ని ప్రశ్నించారు.

**పోరాట యోధులను చంపడం సరికాదు:**పీడిత ప్రజలు, గిరిజనులు, హరిజనుల కోసం కనీస కూడు, గుడ్డ, నీడ కోసం గత 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న హిడ్మా వంటి వారి సమస్యలను మోడీ, అమిత్ షా పరిష్కరించకుండా, పోరాడుతున్న వారిని చంపుతామంటే ఇదేమీ పాలన అని సంపత్ నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వమే "చీకటి పాలన" చేస్తుంటే, దేశాన్ని ఎవరు కాపాడుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. హిడ్మా ను పట్టుకొని, హింసించి చంపారని, లొంగిపోవడానికి వచ్చినా చంపడం కిరాతక పాలనకు నిదర్శనమని అన్నారు. తిప్పారపు సంపత్ ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు. పోలీసులపై హత్య కేసు నమోదు చేయాలన్నారు. హిడ్మాది బూటకపు ఎన్కౌంటర్గా కోర్టు సుమోటోగా తీసుకొని, దీనికి బాధ్యులైన పోలీసు అధికారుల పై హత్య నేరం కింద కేసులు నమోదు చేయాలని తెలిపారు.ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఎన్కౌంటర్ చేస్తామని అమిత్ షా వంటి వారు బహిరంగంగా ప్రకటించడంపై సుప్రీంకోర్టు, హైకోర్టులు సుమోటోగా తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు. బీజేపీ రాక్షస పాలన నుండి ప్రజలు విముక్తి పొందాలంటే దేశంలో మరో ఉద్యమం రావాల్సిన అవసరం ఉందని, లేకపోతే ఈ దేశాన్ని కాపాడుకోలేమని సంపత్ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో మోడీ, అమిత్ షా లాంటి నాయకులకు ప్రజలు తప్పకుండా బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు.

# చేసిస్ నెంబర్ అరిగిపోయి, ఫిట్నెస్ కాక ఇబ్బందులు పడుతున్న వాహన యజమానులు

**సమస్యకు పరిష్కారం చూపలేకపోతున్న రవాణా శాఖ అధికారులు**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (రాజా జ్యోతి ):** వాహనాల చేసిస్ నెంబర్ అరిగిపోవటం వల్ల ఫిట్నెస్ చేసే సమయంలో వాహన యజమానులు ఇబ్బంది పడుతున్నారు చేసిస్ నెంబర్ అనేది కాలక్రమమైన అరిగిపోతూ ఉంటాయి అందువల్ల వాహనం తయారు చేసే సమయంలో మూడు నుంచి నాలుగు వివిధ ప్లేసులో ముద్రిస్తూ ఉంటారు స్టాంప్ పించ్ ధ్రువీకరణ చేసి ఫిట్నెస్ చేయవచ్చు స్టాంపింగ్ చేసే అధికారం రవాణాశాఖ అధికారులకు ఉన్నదో లేదో తెలియడం లేదు వాహనాలు కొనుక్కున్న యజమానుడు ఫిట్నెస్ కాక రోడ్డు మీద బండి తిప్ప లేక ఇబ్బంది పడుతున్నారు వారి బాధ ఎవరికి చెప్పాలో తెలియడం లేక ఉన్నారు చాసిస్ నెంబర్ ఒక వాహనం యొక్క గుర్తింపు సంఖ్య. ఇది వాహనం న్యాయపరమైన యాజమాన్యం, వాహనం అసలు స్థితి, రిజిస్ట్రేషన్ వివరాలు, ఇన్సురెన్స్, పన్నులు వంటి అన్ని రికార్డులను కలపడంలో కీలక పాత్ర పోషిస్తుంది.అందుకే ఫిట్నెస్ సర్టిఫికేట్ ఇవ్వడానికి ముందు రవాణా శాఖ అధికారులు చాసిస్ నెంబర్ తప్పనిసరిగా చూశాక మాత్రమే ఫిట్నెస్ చేస్తారు.ఒక వాహనం యొక్క అసలు గుర్తింపు అంటే చాసిస్ నెంబర్. చాసిస్ నెంబర్ కనిపించకపోతే ఏం చేయాలి రవాణా విభాగంలో రీస్టాంపింగ్ లేదా చేసి నెంబర్ ట్రేసింగ్ చేయించాలి చాసిస్ నెంబర్ కరిగిపోయినా, మసకబారినా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లేదా ఆర్టీవోఅధికారి వాహనాన్ని పరిశీలించి రి స్టాంపింగ్ కి ఆర్టీవో అనుమతి ఇస్తారు. చాసిస్ నెంబర్ ట్రేసింగ్ చేస్తారు అనగా సాండ్ చేయటం, అమెరిస్ పేపర్తో రుద్దటం,కార్బన్ పేపర్ ట్రేస్ లాంటివి చేసి నెంబర్ స్పష్టంగా తెచ్చుకోవచ్చు.నెంబర్ మొత్తం కనిపించకపోతే ఎక్కువగా పాత వాహనాల్లో ఇది జరుగుతుంది.అసలు నెంబర్ కనుగొనలేని పరిస్థితిలో ఆర్టీవో రూపొందించిన ప్రత్యేక ప్రక్రియ ద్వారా రిజిస్ట్రేషన్ రికార్డు, ఇంజిన్ నెంబర్ ఆధారంగా కొత్త నెంబర్ను అలోట్ చేస్తారు.



# సభ్యుల సహకారం ఆత్మవిశ్వాసమే అభివృద్ధి

**- సంఘానికి లభించిన గౌరవమే ఈ అవార్డు-ఉత్తమ చైర్మన్ అవార్డును అందుకున్న శ్రీగిరి శ్రీనివాస్**



**సుల్తానాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి):** కష్టపడే తత్వం, నిరంతర సేవాభావం, అభివృద్ధిలో రాజీలేని పోరాటం, సభ్యుల సహకారం, సంఘం పట్ల ఆత్మవిశ్వాసమే తన విజయానికి, సంఘానికి, సంఘ సభ్యులందరికీ లభించిన గౌరవమే ఉత్తమ చైర్మన్ అవార్డని, సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఫ్యాక్స్ 72వ సహకార వారోత్సవాలలో భాగంగా తెలంగాణ కో-ఆపరేటివ్ యూనియన్ హైదరాబాద్ గన్ ఫౌండ్రీ కార్యాలయంలో ఉత్తమ చైర్మన్ అవార్డును అంగరంగ వైభవంగా అత్యంత వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ చైర్మన్ అవార్డును సింగిల్ వండర్ చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నేత శ్రీ గిరి శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ,చైర్మన్గా బాధ్యతలను చేపట్టిన నాటి నుండి నేటి వరకు సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి సంఘంఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. సహకార సంఘంలో 2103 సంఘ సభ్యులు నేడు 3530 కి పెరిగి దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. ఎస్ ఏ ఓ రుణాలు నాలుగు కోట్ల 11 లక్షల నుండి 13 కోట్లకు పెరిగిందని, ఎల్టి రుణాలు 3 కోట్ల,65 లక్షల నుండి 28 కోట్లకు పెరిగిందన్నారు. అంతేకాకుండా ఒక గోదాముతో ప్రారంభమై నేడు నాలుగు గోదాములను నూతనంగా నిర్మాణం చేసుకున్నట్లు శ్రీ గిరి శ్రీనివాస్ తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ లో 13 గదులను నిర్మాణం చేశామని, పెట్రోల్ బంక్ నిర్మాణం పూర్తవుతుందని, సూపర్ మార్కెట్ వ్యాపారం నిర్వహిస్తూ రైతులకు వినియోగదారులకు అందుబాటులో ఉంచామన్నారు, ఐ.ఎస్.ఐ వాటర్ ప్లాంట్ వ్యాపారం విజయవంతంగా కొనసాగిస్తున్నామని, ఐదు సంవత్సరాల నుండి 6 శాతం డివిడెండ్ రూపంలో 75 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేశామని, సి బ్బంది సంఖ్య 3 నుండి,13 వరకు పెంచి సంఘ సేవలలో వ్యాపార లావాదేవీలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. 3 నుండి ఉన్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను10 వరకు విస్తరించినట్లు చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మొదటినుండి సంఘం అభివృద్ధిలో నేనున్నానంటూ సహాయ సహకారాలు అందిస్తూ బాసటగా నిలుస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు, కొండూరి రవీందర్ రావు కు సహకార శాఖ అధికారులకు, బ్యాంక్ అధికారులకు, పాలకవర్గ సభ్యులకు, సిబ్బందికి, రైతులకు, సంఘ సీఈవో బూరుగు సంతోష్ కు, పరోక్షంగా, ప్రత్యక్షంగా సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసం పక్కా ప్లాన్

**-బట్టల షాపుకు నిప్పు పెట్టిన యజమాని**

**-వెలుగులోకి వచ్చిన సంచలన విషయం**

**కరీంనగర్ క్రైం,నవంబర్ 20,ప్రజాజ్యోతి:** జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలో గల మహాలక్ష్మి ఫ్యాషన్ మాల్ లో జరిగిన అగ్నిప్రమాదం భారీ కలకలం రేపింది. మొదటివరకు షార్ట్సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు భావించిన పోలీసులు లోతుగా విచారణ జరిపి సాంకేతిక ఆధారాలతో పరిశీలించగా నిజం బయటపడింది.ఈ సందర్భంగా త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి మాట్లాడుతూ షాపు యజమాని సంగం రాజేశ్ వ్యాపారంలో నష్టాలు రావడం, అప్పుల బాధ ఎక్కువ కావడంతో ఇన్సూరెన్స్ డబ్బులు క్లెయిమ్ చేసి బయటపడాలని పథకం వేశాడు. ఇందులో భాగంగా తన వద్ద పనిచేసే రాకేశ్, మధు లతో కలిసి కుట్ర పన్నాడు.ఘటనకు ముందు షాపులోని విలువైన బట్టలను రహస్యంగా తరలించి, అనంతరం పెట్రోల్ పోసి షాపుకు నిప్పంటించారు.ఏమీ తెలియనట్లు రాజేశ్ డయల్ 100కు ఫోన్ చేసి ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.?పోలీసులు లోతుగా విచారణ జరిపి, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించారు. నేరానికి వాడిన పెట్రోల్ బాటిల్, సెల్ ఫోన్,తరలించిన బట్టలను స్వాధీనం చేసుకుని నిందితులను గురువారం అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ఇన్సూరెన్స్ డబ్బుల కోసం అగ్ని ప్రమాదం సృష్టించడం చట్టపరంగా తీవ్రమైన నేరమని సిఐ హెచ్చరించారు.




# మోట్లపల్లి గ్రామతాజా మాజీ ఎంపీటీసీ .బొలమల్ల కౌసల్య అత్త మృతి

**తాజా మాజీ జెడ్పిటిసి. ఎంపీపీ .పరామర్శ**



**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 20. (ప్రజా జ్యోతి):** కాలువ.శ్రీరాంపూర్. మండలంలోని. మొట్లపల్లి గ్రామ. తాజా మాజీ ఎంపీటీసీ. బొలమల్ల కౌసల్య. అత్త. బోలమల్ల లక్ష్మి. గురువారం రోజున మృతి చెందింది. మృతురాలు కుటుంబాన్ని. తాజా మాజీ జెడ్పిటిసి. వంగల తిరుపతిరెడ్డి. తాజా మాజీ ఎంపీపీ. నూనెటి. సంపత్ కుమారులు.మృతురాలి. కుటుంబాన్ని.పరామర్శించి. సంతాపం .వెలబుచ్చారు. వీరి వెంటమాజీ .సర్పంచులు. ఆడెపు రాజు. గోనె శ్యామ్. ముద్దసాని రాజయ్య. తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ప్రభుత్వపరమైన అనుమతులు లేకుండా ఇసుక, తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు- ఎస్సై ఎన్. రవికుమార్**

**ముత్తారం నవంబర్, 20(ప్రజా జ్యోతి):** మండలంలోని ఖమ్మం పల్లి



గ్రామ సమీపంలో బుధవారం ఉదయం ముత్తారం పోలీసు ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే గ్రామానికి చెందిన పన్నాల సురేష్ అనే వ్యక్తి మానేరు వాగులో ఎలాంటి పత్రాలు లేకుండా ట్రాక్టర్ లో ఇసుక అక్రమ రవాణా చేస్తు ఉండగా పట్టుకోవడం జరిగిందని ఎస్ ఐ ఎన్. రవికుమార్ తెలిపారు.రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా ఎలాంటి పత్రాలు లేవని తెలియగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ప్రభుత్వపరంగా ఎలాంటి పరిమిషన్లు లేకుండా అక్రమంగా ఇసుక, రవాణా చేస్తే చట్ట ప్రకారం కఠినంగా చర్యలు తీసుకోబడతాయని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## వైభవంగా ముగిసిన కార్తీక దీపోత్సవం

**- భక్తి శ్రద్ధలతో సుహాసినిల-దీపారాధనజ**



**వేములవాడ, నవంబర్ 20, (ప్రజాజ్యోతి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకునిచివరిరోజు గురువారం సామూహిక కార్తీక దీపోత్సవం అంగరంగ వైభవంగా ముగిసింది. ఈ సామూహిక కార్తీక దీపోత్సవాలను సుహాసినీలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీపాలను వెలిగించి, ఆరాధించారు. ఈ కార్యక్రమంలో సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం, పసుపు, కుంకుమ అక్షింతలు, గాజులు, స్వామివారి ఫోటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎల్ రమాదేవి, ఏఈఓ జి అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్, ఆలయ అర్చకులు, వేద పండితులు ఉద్యోగులు ఉన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**కొనరావుపేట: నవంబర్.20(ప్రజా జ్యోతి):** పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా అన్నారు కోనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులు పంపిణీ చేశారు అలాగే పల్లిమక్త గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎంఆర్ నిధుల ద్వారా మంజూరైన జిన్నా శ్రీకాంత్ 54 వేలు కుడుకల పద్మ 50 వేలు అనుపాటి లావణ్య 31 వేలు ఎనగంటి దేవయ్య 25 వేలు ఎనగంటి లత 18 వేల ఐదు వందలు కాసర్ల హనుమంత రెడ్డి 16 వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సజావుగా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి

**- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**

**-3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం**

**-గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**







**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్ 20:** గ్రామపంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ, ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని, సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే, ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలని అన్నారు.పాత పద్దతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని అన్నారు. ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఏసిపి లు రమేష్, కృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**






**కరీంనగర్ టౌన్, నవంబర్ 20( ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిఆర్వో వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు.

# చికిత్సపొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతి

**కొనరావుపేట: నవంబర్.20(ప్రజా జ్యోతి):** ఆస్పత్రిలో చికిత్స పొందుతూ హెడ్ కానిస్టేబుల్ మృతిచెందాడు. కోనరావుపేట పోలీస్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పరమేశ్వర్ గత మూడు నెలలుగా కిడ్నీలకు సంబందించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ యశోధ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గత కొన్ని రోజులుగా వ్యాధి



ముదరడంతో వెంటిలేటర్పై చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. పరమేశ్వర్ స్వగ్రామమైన తిమ్మాపూర్ మండలం ఇందిరానగర్ లో నిర్వహించిన అంత్యక్రియలకు సీఐ వెంకటేశ్వర్లు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి, సిబ్బంది హాజరయ్యారు. మృతునికి భార్య వనజ కుమారుడు కూతురు ఉన్నారు.

# కేటీఆర్‌పై కక్ష్య సాధింపు చర్యలు ఖండన

**- కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్**



**ముస్తాబాద్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ):** హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై ప్రభుత్వం తీసుకుంటున్న కక్ష్యపూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ మండిపడ్డారు.ఫార్ములా–ఈ కార్ రేస్ అంశంలో ఎలాంటి అవినీతి జరగకపోయినా, దానిపై విచారణకు ఏసీబీకి గవర్నర్ అనుమతి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్, బీజేపీలు కలిసి బి ఆర్ ఎస్ ను బలహీనపర్చే కుట్రలో ఉన్నాయనే విషయం బహిర్గతమైందన్నారు.“ బిఆర్ఎస్‌ను అడ్డుకునేందుకు, ముఖ్యంగా కేటీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి – బిజెపి కలిసి పనిచేస్తున్నాయి”అని మెంగని మనోహర్ ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఎలక్షన్ సమయం దగ్గర కావడంతో దృష్టి మళ్లించే ప్రయత్నంగా రేవంత్ రెడ్డి కేసులు తెరపైకి తెస్తున్నారని విమర్శించారు.“రెండేళ్లుగా ఫార్ములా–ఈ రేస్‌పై విచారణ పేరుతో కొండ తవ్వి ఎలుక కూడా పట్టలేకపోయారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల వేళ మరోసారి ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం మొదలైంది” అని ఆయన పేర్కొన్నారు.కేటీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి పరిచయం చేస్తూ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి కీలకంగా పనిచేశారని మెంగని మనోహర్ గుర్తుచేశారు. విచారణ పేరుతో కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టడం రాజకీయ కక్ష్య తప్ప మరేమీ కాదని ఆయన ఖండించారు.

# గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య సేవల పరిశీలించిన


**జిల్లా వైద్య అధికారి డా. వాణిశ్రీ**

**సుల్తానాబాద్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండల పరిధిలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యత, ఆరోగ్య సంస్థల పనితీరును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వి. వాణిశ్రీ గురువారం సమీక్షించారు. అమృత చిల్డ్రన్ హాస్పిటల్, సెంట్రల్ మెడిసిన్ స్టోర్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్, గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె వరుసగా పరిశీలించారు.అమృత చిల్డ్రన్ హాస్పిటల్‌పై ఆదేశాలుఅసుపత్రి కార్యకలాపాలను పరిశీలించిన జిల్లా వైద్య అధికారి, హాస్పిటల్‌లో క్లినిక్ సేవలు మాత్రమే కొనసాగించాలని, ఎలాంటి ఇన్‌పేషెంట్ అడ్మిషన్లు స్వీకరించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నియమావళి ఉల్లంఘన జరగకుండా సంబంధిత విభాగాలు పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని సూచించారు.**మెడిసిన్, వ్యాక్సిన్ స్టోర్లలో నిల్వ–పంపిణీ పరిస్థితుల పరిశీలన:**సెంట్రల్ మెడిసిన్ స్టోర్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్‌లలో మందుల నిల్వ, పంపిణీ ప్రక్రియలపై ఆమె సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఇండెంట్ల ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రానికి సమయానికి మందులు, టీకాలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ప్రతి నెలకు అవసరమైన వ్యాక్సిన్లన్నీ పూర్తిస్థాయిలో స్టాక్‌లో ఉంచి, ఎలాంటి లోటు తలెత్తకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా ఎ.ఆర్.వి (ఆంటీ రాబిస్ వ్యాక్సిన్ ) ప్రతి ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.**గర్రెపల్లి పిహెచ్‌సీలో సిబ్బందితో సమీక్ష సమావేశం:**గర్రెపల్లి పిహెచ్‌సీని సందర్శించిన



డా. వాణిశ్రీ అక్కడి వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జిరియాట్రిక్ వార్డు త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. వృద్ధులు, మంచానికే పరిమితమైన రోగులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉండనున్నాయని, ఈ సమాచారాన్నిగ్రామస్థాయికిచేరవేయాలనిసూచించారు.అదేవిధంగా క్యాన్సర్ నిర్ధారణ పొందిన రోగులకు రామగుండం జీజీహెచ్‌లో ఫాలోఅప్ సేవలు, అవసరమైన మందుల పంపిణీ అందుబాటులో ఉన్నాయని ప్రస్తావించారు. ఈ సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా సిబ్బంది కృషి చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డా. లక్ష్మి భవానీ, ఎస్. వెంకటేశ్వర్లు ఏఎన్ఎం తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**తంగళ్ళపల్లి నవంబర్ 20:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల ముదిరాజ్ సంఘం ఎన్నికల్లో మండల అధ్యక్షునిగా బోన్ల శ్రీశైలం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం రోజున మండల ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించారు . ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, దేవుని నరసయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల సంఘ సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో మండల అధ్యక్షునిగా బోన్ల శ్రీశైలం, ఉపాధ్యక్షునిగా మాల వేణి ఆనందం, ప్రధాన కార్యదర్శిగా బొజ్జ దేవరాజు, కార్యదర్శిగా చిట్యాల పోచయ్య, సహాయ కార్యదర్శిగా భీమరి రాములు, కోశాధికారిగా వెంకటేశం, సలహాదారులుగా రెడ్డవేని మల్లేశం, పసుల తిరుపతి, కాటు మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం నూతన అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి,సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

# బీజేపీ నేతల స్మారకార్థం జిల్లా క్రికెట్ టోర్నమెంట్

**పెద్దపల్లిలో రెండో లీగ్ మ్యాచ్‌కు టాస్ వేసి ప్రారంభించిన మిట్టపల్లి ప్రవీణ్ కుమార్**

**సుల్తానాబాద్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** దివంగత భారతీయ జనతా పార్టీ నాయకుల స్మారకార్థం పెద్దపల్లిలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు గురువారం . టోర్నమెంట్‌లో భాగంగా రెండో లీగ్ మ్యాచ్‌కు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు అత్యవసరమని, శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా మనోబలానికి కూడా క్రీడలు మేలుచేస్తాయని చెప్పారు.



క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, లక్ష్యసాధన నైపుణ్యాలు క్రీడల ద్వారానే అభివృద్ధి చెందుతాయని, ఇలాంటి పోటీలు గ్రామీణ ప్రతిభకు పెద్ద వేదికగా మారుతాయని అన్నారు.టోర్నమెంట్‌ను మరింత వైభవంగానిర్వహిస్తున్ననిర్వాహకులనుప్రవీణ్‌కుమార్ అభినందించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్, చిట్ల వేణి, సాదయ్య, వలస సాయి కిరణ్, నిర్వాహకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# అసలైన ఇందిరమ్మ ఇల్లు బాధితులకు ఇసుక అందడం లేదు

**-బిజెపి అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్**

**ముస్తాబాద్, నవంబర్ 20(ప్రజా జ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలో అసలైన ఇందిరమ్మ ఇల్లు బాధితులకు ఇసుక అందడం లేదని బిజెపి మండల అధ్యక్షుడు సౌల క్రాంతికుమార్ తెలిపారు, ఈ సందర్భంగా తెలుపుతూ అసలైన ఇందిరమ్మ ఇల్లు బాధితులు మాత్రమే ఇసుక అందడం లేదు



వారు నిర్మాణం ఎలా కొనసాగిస్తారని అన్నారు ఒక ట్రిప్ కి 6000 రూ పేదవాడు గూడు ఎలా కట్టుకుంటాడని తెలిపారు, ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రశ్నిస్తే లోడుతో ఉన్న ట్రాక్టర్ ఇస్తా కాలి చేసి పొలాల వెంబడి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మార్వో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ కార్యాలయం నుండి ఆలూరు రీచ్ వద్దకు చేరుకొని మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఆమె ఇచ్చారు, అని తెలిపారు,ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి ఉపాధ్యక్షులు చికోటి మహేష్, సీనియర్ నాయకులు మీసా శంకర్, మహేష్, గణేష్, ఆకాష్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్

**తిమ్మాపూర్ నవంబర్ 20( ప్రజా జ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన రామంచ పోచయ్య ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు అనంతరం వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప్పులేటి తిరుపతి, పార్నంధి పొశమల్లు,బూడిద కిషోర్,అనగోనీ సంపత్, పార్నంది స్వామీ, బోయినీ శ్రీకాంత్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కేకే చొరవతో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం కి నిధులు మంజూరుకి హామీ

**– దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**ముస్తాబాద్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో నీ దాదాపు 700 సంవత్సరాల పైగా చరిత్ర గల అతి పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పూర్తిగా శిథిలావస్థలో ఉంది, కావున నూతన ఆలయం నిర్మించుటకు నిధులు మంజూరు చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ప్రత్యేక చొరవతో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పూర్తిగా పురాతన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం శిథిలావస్థలో ఉంది, అని వివరించగా మంత్రికొండ సురేఖ స్పందిస్తూ తప్పకుండా ఆలయ పునః నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ



ఎంపిటిసి సభ్యులు గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, గజ్జెల రాజుతో బద్దిపడిగే అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో బయోమెట్రిక్ తప్పనిసరి చేయాలి : ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

**కరీంనగర్ టౌన్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ అన్నారు.విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపల్స్,సెక్రటరీస్, కరస్పాండెంట్లతో, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కళాశాలల్లో బయోమెట్రిక్ విద్యార్థులకు తప్పనిసరి చేయాలని దాని అమలు కొరకు సంబంధిత అధికారులు ప్రయత్నాలు చేయాలని, విశ్వవిద్యాలయ ఆవరణలోని అన్ని కళాశాలలో విద్యార్థులకు, అధ్యాపకులకు, బోధ నేతల సిబ్బందికి కూడా ముఖ సంబంధ బయోమెట్రిక్ అమలు చేస్తున్నామని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ముఖసంబంధ బయోమెట్రిక్ వలన క్రమశిక్షణ అలవడి కళాశాలకు క్రమం తప్పకుండా వస్తారని తరగతులు వల్ల జ్ఞాన సముపార్చన జరిగి తద్వారా మంచి




ఉపాధి అవకాశాలు కూడా సంపాదిస్తారని అన్ని కళాశాలల్లో తప్పనిసరిగా బయోమెట్రిక్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ ఓఎస్డి టు విసి డాక్టర్ బి హరి కాంత్, విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సరసిజ పాల్గొన్నారు.

# జక్కుల చెరువు వద్ద వైభవ కాంతులతో జరిగిన కార్తీకదీపం దీపోత్సవం

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 20( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గొల్లపల్లి గ్రామాల చెక్కుల చెరువు వద్ద కార్తీకదీపం ఉత్సవం గురువారం సాయంత్రము 6 గంటలకు హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాములు జక్కుల చెరువుకు గంగా హారతి సమర్పించిన అనంతరం భక్త మండలి ఉద్దేశించి ఉపన్యాసం చేస్తూ నేటి సమాజంలో సంస్కృతిని మమ్మీ, డాడీ, ని బర్త్ లో వివిధ రకాల కల్చర్ను అవలంబిస్తున్నారని సనాతన ధర్మమైన భారత సంస్కృతిని అవలంబించి ధర్మ హిందూ మతాలను పాటించాలని పిల్లలకు దైవభక్తి చింతలను యోగా క్రమశిక్షణ జ్ఞాన సంపాదన అందించాలని పెద్దలను గౌరవించే సంస్కారాన్ని నేర్పాలని ఆయన హిత బోధన చేశారు ఈ కార్యక్రమంలో కార్తీక దీపోత్సవ వైభవాన్ని ఎల్లారెడ్డిపేట, రాచర్ల బొప్పాపూర్ ,గొల్లపల్లి తిమ్మాపూర్ ,రాజన్నపేట అల్మాస్పూర్ ,నారాయణపూర్ వీర్నపల్లి మండలం గంభీరావుపేట మండలా గ్రామాల భక్తులు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చారు. స్వామీజీ కార్తీక దీప కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు



అందించారు ఈ కార్యక్రమానికి వివిధ నాయకులు ప్రజలు గీతా భక్తమండలి ఉత్సవ కమిటీ నిర్వహించింది. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహించారు దాదాపు 1500 నుంచి 2000 వరకు భక్తులు హాజరైనట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

# పేపదవ తరగతి పేపర్ లీకేజీ కేసు కొట్టివేసిన సందర్భంగా బిజెపి సంబరాలు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20( ప్రజా జ్యోతి):** గత బారాస ప్రభుత్వం హయాంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై పెట్టిన పదవ తరగతి పేపర్ లీకేజీ కేసు రాష్ట్ర హైకోర్టు కొట్టి వేసిన సందర్భంగా, స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద బాజాప శ్రేణులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ బిజెపి శ్రేణులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే అందరికి మంచిది

**నిర్లక్ష్యంగా, బాధ్యతరహిత్యంగా వాడితేనే సమస్య**

**మంథని ఎస్ఐ రమేష్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి):** నవంబర్ 20:మంథని పోలీస్ స్టేషన్ పరిధి మంథని పట్టణ ప్రజలు యువత సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహిత ప్రవర్తనపై చట్టపరమైన చర్యలు తీసుకొంటాం అని ఎస్ ఐ రమేష్ హెచ్చరించారు.సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తేలా పోస్టులు, కామెంట్లు పెడుతున్నట్లు పోలీసులు దృష్టికి రావడం జరిగిందని, ఇటువంటి చర్యలు ప్రజల ప్రశాంత జీవనానికి, శాంతి, భద్రతలకు ప్రమాదకరమని శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం కలదు అని ఎస్ఐ తెలిపారు. ఇరువర్గాలను రెచ్చగొట్టే విధంగా, రెండు వర్గాల మధ్య విభేదాలు తలెత్తే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని రెచ్చగొట్టే విధంగా లేదా ఒక వ్యక్తిని, ఒక వర్గాన్ని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేసే సమాచారం నిజమా కాదా అని ధృవీకరించకుండా పంచుకోవడం, ఇతరులను ప్రేరేపించే వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు కారణమయ్యే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. అందరూ సోషల్ మీడియాను బాధ్యతగా ఉపయోగించాలని, ఏవైనా ప్రేరేపించే పోస్టులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాజంలో శాంతి, సహనం పాటిస్తూ ఒకరికొకరు గౌరవ విస్తూ ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్ ఐ రమేష్ స్పష్టం చేశారు.




# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని అరెస్ట్

**–నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు**

**-వివరాలు వెల్లడించిన సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 20 (ప్రజా జ్యోతి ):** సిద్దిపేట జిల్లా చిన్నకోడూర్ మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పిట్ల శ్రీకాంత్ అనే వ్యక్తి కార్( టీఎస్ 07 హెచ్ జె 6969) కు తేదీ 19.11.2025 రోజున మధ్యాహ్నం సమయంలో ఇల్లంతకుంట నుండి సిరిసిల్ల వెళ్తున్న సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ సైడ్ ఎవ్వలేదని కారును కొంత దూరం వెళ్లిన తర్వాత తిప్పుకొని వచ్చి ఆర్టీసీ బస్సుకు కారును అడ్డుగా నిలిపి బస్సు డ్రైవర్ బాలరాజును దుర్భాషలాడి బస్సు డ్రైవింగ్ క్యాబిన్లోకి వచ్చి డ్రైవర్ అయిన కల్లూరి బాలరాజును కొట్టి, బస్ అద్దాన్ని పగలగొట్టడానికి రాయితో విసరగా అద్దం పగిలి రోడ్డుకు పక్కన కూర్చున్న వల్లంపట్ల గ్రామానికి చెందిన సండి వజ్రవ్వ మోకాలిపై గాయం తగిలింది.ఘటనను ప్రశ్నించిన ఓబులాపూర్ గ్రామానికి చెందిన ప్రయాణికురాలు బత్తుల రాజవ్వతో కూడా నిందితుడు వాగ్వాదానికి దిగాడు.మొత్తం ఘటనను బస్సు కండక్టర్ తన మొబైల్ ఫోన్‌లో వీడియోగా రికార్డు చేయగా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నిందితుడు నిన్నటి నుండి పరారీలో ఉండగా,దాడికి గురైన డ్రైవర్ బాలరాజు ఫిర్యాదు మేరకు ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో నిన్నటి రోజున కేసు నమోదు చేసి జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఇల్లంతకుంట ఎస్.ఐ అశోక్ ఆధ్వర్యంలో మూడు టీమ్ లు ఏర్పాడి సాంకేతికత ఆధారంగా ఈరోజు సాయంత్రం రహీంఖాన్ పేట గ్రామ శివాలో నిందితున్ని అరెస్టు చేసి జ్యుడిషియల్ కస్టడీ గురించి రిమాండ్ కు తరలించడం జరిగిందని సి.ఐ మొగిలి తెలిపారు.



# గూడెం గ్రామంలో పుట్టినరోజు వేడుకనిరుపేద పిల్లలకు దుస్తుల పంపిణీ



**ముస్తాబాద్, నవంబర్ 20 ( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చిట్నేని మాధవి%-%వెంకటేశ్వరరావు దంపతుల చిన్న కుమారుడు చిట్నేని సాయిరాం జన్మదినాన్ని శుభకార్యాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, కేక్ కట్ చేశారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని చిప్పలపల్లి గ్రామానికి చెందిన 13 మంది నిరుపేద, తండ్రిలేని 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆడపిల్లలు%-%మగపిల్లలకు వేరువేరుగా కొత్త దుస్తులను అందజేశారు. ఈ సేవ కార్యక్రమం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోమ్మటి రాజమల్లుగారి సూచన మేరకు చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సాయిరాం నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు, చిట్నేని విద్యాసాగర్ రావు, చిట్నేని శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, శ్రీనివాస్, సుద్దాల భూమయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు. చిట్నేని మాధవ%-%వెంకటేశ్వర్రావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సామాన్యులే కనిపిస్తారు అక్రమదారులు మాత్రం కనిపించరా

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల టౌన్, నవంబర్20,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో గురువారం రోజున మాజీ మంత్రి జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు జగిత్యాల పట్టణంలోని జంబిగద్దె ప్రాంతంలో సామాన్య ప్రజలు అక్రమ కట్టడాలు చేపట్టారు అని తొలగించడానికి వెళ్లారు.కానీ మున్సిపల్ అధికారులకు జగిత్యాల పట్టణంలోని యావర్ రోడ్ పైన నిర్మాణం చేసిన అక్రమ కట్టడాలు కనిపించడం లేదా ఎందుకు తొలగించడానికి వెళ్లరు సామాన్యులు మాత్రమే కనిపిస్తారు అక్రమదారులు కనిపించరా. జగిత్యాల పట్టణానికి సంబంధించి మున్సిపాలిటీకి చెందిన సర్వేనెంబర్ 138 లో గల భూమి 1952 సంవత్సరంలో పెట్రోల్ డీజిల్ కిరోసిన్ అవుట్ లెట్ ఏర్పాటు కోసం మాత్రమే 20 గుంటల భూమి దారం వీర మల్లయ్య కు మున్సిపల్ నుండి కేటాయించారు.కానీ ఆ స్థలాన్ని అవుట్ లెట్ కోసం కాకుండా ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టాన్ని ఉల్లంఘించడం అవుతుంది.ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు 2004 సంవత్సరంలో అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసింది. దీంతో ఆక్రమణదారులు హైకోర్టులో రిట్ పిటిషన్లు వేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం 2008లో తీర్పును ఇస్తూ ఆక్రమణదారులు యాజమాన్య హక్కులు నిరూపించుకోవాలని గా సూచించింది.కానీ ఆ తర్వాత ఆక్రమణదారులు యాజమాన్య హక్కులకై కోర్టును ఆశ్రయించలేదు.కిబాల అని పేర్కొనబడే ఒక డాక్యుమెంట్ జిరాక్స్ కాపీని మాత్రమే కోర్టు ముందు ఉంచారు కిబాల అనేది సృష్టించబడిన డాక్యుమెంటా? వ్యాలిడిటీ ఏంటి. కిబాల అనేది కొన్ని కండిషన్స్ ఆధారంగా ల్యాండ్ అసైన్ చేస్తూ ఇచ్చిన డాకుమెంట్ మాత్రమే ఇదే విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాను. సదరు సర్వేనెంబర్ లోని అన్యాక్రాంతానికి గురైన భూమి విషయంలో కలెక్టర్ ఎంక్వయిరీ వేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ కలిసిన సందర్భంగా మున్సిపల్ భూమి తిరిగి వెనక్కి తీసుకోవడంలో లీగల్ ఒపీనియన్ తీసుకుంటున్నట్లుగా చెప్పినట్టు పేర్కొన్నారు.2008లో డివిజన్ బెంచ్ తీర్పు ఆధారంగా ఆక్రమణదారులు కోర్టులో యాజమాన్య హక్కులు నిరూపించుకోవాల్సి ఉంది.కానీ కోర్టును ఆశ్రయించకుండానే 2008 తర్వాత అదే స్థలంలో మరికొన్ని వాణిజ్య నిర్మాణాలను చేపట్టారు. నివాసస్థలంగా పేర్కొంటూ తీసుకున్న అనుమతులు ఉల్లంఘించి కమర్షియల్ నిర్మాణాలు చేశారు.డివిజన్ బెంచ్ యాజమాన్య హక్కులను కల్పించలేదు.కేవలం అక్కడ ఉన్న నిర్మాణాలను తొలగించవద్దని మాత్రమే సూచించింది. అంతే కాని కొత్త నిర్మాణాలను చేపట్టాలని చెప్పలేదు.యాజమాన్య హక్కులు నిరూపించుకోకుండా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన కమిషనర్ల పై చర్యలు తీసుకోవాలి.యావర్ రోడ్డు విస్తరణకు ప్రధాన అడ్డంకిగా మారిన అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన ఈ నిర్మాణాలను తొలగించాల్సిందిగా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న జీవన్ రెడ్డి ఆక్రమణకు గురైన మున్సిపల్ భూమి తిరిగి స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.

# మహిళలు శిశు సంక్షేమానికి అంగన్వాడీ టీచర్లు ముందుండాలి

**-తహసిల్దార్ ముప్పు కృష్ణ**

**నల్లబెల్లి/ నవంబర్ 20( ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో శిశు ఆరోగ్యం, పోషణ, ప్రారంభిక విద్య అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలే పునాది వంటివని అధికారులు అభిప్రాయపడ్డారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో అంతర్జాతీయ మానవ హక్కుల జిల్లా అధ్యక్షురాలు గడ్డం సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు అవగాహన సదస్సులో తహసిల్దార్ ముప్పు కృష్ణ, నర్సంపేట సిడిపిఓ మధురిమ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ. మహిళలు. శిశు సంక్షేమానికి అంగన్వాడీ టీచర్లు ముందుండాలన్నారు.గ్రామీణ శిశు అభివృద్ధి, పోషణ, ఆరోగ్య పరిరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. గర్భిణులకు సమయానుసారంగా సేవలు అందించడం, చిన్నారులకు పోషకాహారం, టీకాలు అందించడం వంటి కార్యక్రమాలను మరింత బాధ్యతతో అమలు చేయాలి అని సూచించారు.

# కొలువుదీరిన పాలకవర్గం

**కోనరావుపేట: నవంబర్.20(ప్రజా జ్యోతి):** కోనరావుపేట మండలం



కొలనూరు సింగిల్ విండో పాలకవర్గం గురువారం కొలువుదీరింది. గత రెండు నెలల క్రితం ఈ సొసైటీ కీ ప్రభుత్వం పాలకవర్గాన్ని తొలగించి ప్రత్యేక అధికారిని అపాయింట్ చేసింది. మళ్లీ పాత పాలకవర్గాన్నీ యధావిధిగా కొనసాగించాలని కోర్టు నుండి ఉత్తర్వులు రావడంతో అధికారులు పాత పాలకవర్గానికి ఛార్జ్ ఇవ్వగా గురువారం సొసైటీ ఆఫీసులో బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఈవో రాజేశం, చైర్మన్ సంకినేని రామ్మోహన్రావు, వైస్ చైర్మన్ కాశవేణి మహేష్, డైరెక్టర్లు పొట్లపల్లి సత్యనారాయణ రావు నాగిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో అక్షర పాఠశాల సంచలనం

**జోనల్ లెవల్ పోటీలకు ఎంపికైన అక్షర పాఠశాల విద్యార్థి**



**బీర్ పూర్, నవంబర్ 20 (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో ఎంపికై సంచలనం సృష్టించారు.డిసెంబర్ 6,7తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగనున్న అస్మిత ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు కొల్వాయి లోని అక్షర పాఠశాల విద్యార్థి ఆడెపు హర్షిత్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి తెలిపారు.బుధవారం జగిత్యాలలో నిర్వహించిన లీగ్ పోటీల్లో అండర్ 14 పాయింట్ ఫైట్ 58 కిలోల విభాగంలో పాల్గొని ప్రతిభను కనబర్చి సిల్వర్ మెడల్ సాధించినట్లు తెలిపారు.ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ మారుమూల పల్లెల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి ఉన్నత స్థాయిలో నిలపడానికి మా అక్షర పాఠశాల ఎల్లప్పుడు కృషి చేస్తుందని, విద్యతోపాటు క్రీడల్లో మానసిక విభాగాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరిచేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని మరియు నాణ్యత చదువులో ప్రతిభ కనబరిచేలా విద్యార్థులకు బోధించడంతోపాటు విద్యార్థులు క్రీడల్లో తమకు నచ్చిన ఆటలలో వారి ఇంట్రెస్ట్ మేరకు ప్రతిభ కనబరిచేలా అక్షర పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని చదువుతోపాటు క్రీడల్లో ప్రతిభ కనబరచేల విద్యార్థులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు. బీర్ పూర్ మండల పేరును రాష్ట్రస్థాయిలో మారుమోగేలా చేసి కేల్ ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలో సెలెక్ట్ అయిన విద్యార్థి హర్షిత్ ను ,కిక్ బాక్సింగ్ కోచ్ కస్తూరి ప్రవీణ్ పిఈటీ %డ% ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో నుండి జాతీయస్థాయిలోకి ఎంపిక కావడానికి పాఠశాల యాజమాన్యం తరపున పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అక్షర పాఠశాల యాజమాన్యం తరపున సహాయ సహకారాలు అందరండలు ఎల్లప్పుడూ ఉంటాయని పాఠశాల కస్పాండెంట్ పైడి.మారుతి తెలిపారు.

# పరామర్శ

**రాయపర్తి నవంబర్ 20 ప్రజా జ్యోతి:** పాలకుర్తి నియోజకవర్గం లోనితొర్రురు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమ్య నాయక్ మామ బుధవారం అనారోగ్యంతో మృతిచెందగా, గురువారం పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి. ఈసందర్భంగావారి వెంట పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, రాయపర్తి మండల నాయకులు, పార్టీ శ్రేణులు,నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.